మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

ఆలయానికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ విరాళం

తిరుమలగిరి, మే 13 : మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో ఈనెల 21 నుంచి 23 వరకు జరిగే పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం పలుకుతూ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ మేరకు ఆయన ఈ మహోత్సవానికి గానూ రూ.25 వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కిశోర్ ఎండోమెంట్ నుంచి రూ.50 లక్షలు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు.

కార్యక్రమంలో రామరాజు, శరత్ బాబు, మద్దెల సందీప్, పానుగంటి నర్సింహారెడ్డి, మేడిద శ్రీను, కొమ్ము భిక్షం, పాలకుర్తి ఉపేందర్, పెరమండ్ల జాని, కొమ్ము ఎల్లయ్య, ఆవిరబోయిన సైదులు, బలిక నగేశ్, గుండెబోయిన మహేశ్, పాలకుర్తి శ్రీనివాస్, జెర్రిపోతుల కిశోర్ పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్ ద్వారా ఎంపిక సరికాదు : బీఆర్ఎస్

సమావేశంలో మాట్లాడుతున్న తాటికొండ నీతయ్య

తుంగతుర్తి, మే 13 : రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ నీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం దారుణమని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఎవరికి బ్యాంక్ సివిల్ స్కోర్ ఉండదని, అగ్రవర్ణాలకు ప్రభుత్వ పథకం ద్వారా డబ్బు కట్టబెట్టడానికి రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. వెంటనే ఈ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గునిగంటి సతీశ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న బేకరీ యజమానికి జరిమానా పత్రం ఇస్తున్న మున్సిపల్ సిబ్బంది

పాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారులకు జరిమానా

నేరేడుచర్ల, మే 13 : మున్సిపాలిటీ పరిధిలోని పలు వాణిజ్య సంస్థల్లో మంగళవారం మున్సిపల్ సిబంది తనిఖీలు చేసి 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న కవర్లను వినియోగిస్తున్న వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ షేక్. యాకూబ్ పాష సిబ్బందితో పట్టణంలోని బేకరీలు, టిఫిన్ సెంబర్లు, కిరాణా షాపులు, సూపర్ మార్కెట్లను తనిఖీ చేసి 120 మైక్రాన్లకన్నా తక్కువగా ఉన్న 15 కేజీల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి ఒక్కో హోటల్, బేకరీకి రూ.500 చొప్పున జరిమానా విధించారు. 120 మైక్రాన్ల కన్న ఎక్కవగా ఉన్న పాస్లిక్‌ను మాత్రమే వాడాలని లేని పక్షంలో జరిమానా విధించి, చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ షరీఫ్, పర్యావరణ ఇంజినీర్ ప్రవీణ్, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

భూస్వాములకు ఇస్తున్నరు.. నిరుపేదనైనా నాకు ఇవ్వట్లేదు

- ఇందిరమ్మ ఇంటికోసం కాంగ్రెస్ కార్యకర్త ఆవేదన

మాట్లాడుతున్న శ్రీను

మునగాల, మే 13 : తాను నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తనని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా సొంత పార్టీ నాయకులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కొచ్చర్ల శ్రీను అవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి మంజూరైన ఇండ్ల ను భూములున్న భూస్వాములకు ఇచ్చారని, తాను పార్టీ కోసం, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి గెలుపునకు ఎనలేని కృషి చేశానని, అయినా తనను పట్టించుకోవడం లేదని చెప్పాడు. తనకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా, పార్టీ మీటింగులకు పిలువకుండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించాడు. గ్రామంలో కూరగాయలు విక్రయించుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇల్లు రాకుండా పార్టీ నాయకులు మోసం చేస్తున్నారని ఆవేదన చెందాడు. అధికారులు సర్వే చేసి అనర్హులకు కాకుండా, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నాడు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

హుజూర్‌నగర్ రూరల్, మే 13 : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామం నుంచి హుజూర్ నగర్ ప్రమీల మిల్లు వరకు రూ.1.14కోట్లతో డొంక రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు ఉన్నారు.

పద్మశాలీ సంఘం నూతన కమిటీ

మఠంపల్లి, మే 13 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల అఖిల భారత పద్మశాలీ అన్నదాన సత్రం నూతన కమిటీని ఆసంఘం రాష్ట్ర నాయకుడు, తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్‌రావు అధ్యక్షతన మంగళవారం ఎన్నుకన్నారు. నూతన అధ్యక్షుడిగా చిన్నం వీరమల్లు, ప్రధాన కార్యదర్శిగా కాంగర నర్సింహారావు, కోశాధికారిగా గోనె అంకయ్య, కార్య నిర్వాహణ అధ్యక్షుడిగా పిండిప్రోలు రామచంద్రయ్య, కన్వీనర్‌గా చిలివేరు అంజయ్య, గౌరవాధ్యక్షుడిగా కుమారస్వామి, గోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ధీకొండ లక్ష్మీనారాయణ, కోటేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శులుగా గుర్రం శ్రీనివాస్‌రావు, ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మార్కండేయ తదితరులున్నారు.

ఇతరులు కుండలు విక్రయించొద్దని కుమ్మరుల నిరసన

సూర్యాపేటటౌన్, మే 13 : తమకు జీవనాధారమైన కుండలను తామే విక్రయిస్తామని ఇతర కులస్తులు విక్రయిస్తే ఊరుకోమని కుమ్మరి దుకాణదారుల సంఘం అధ్యక్షుడు ఖమ్మంపాటి మురళి, ప్రధాన కార్యదర్శి సిలివేరు తాయమ్మ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కులానికి చెందిన వ్యాపారి వనమా శ్రీనివాస్ కుండలను విక్రయిస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే తమపై కేసు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు రెండు రోజుల పాటు కుండల దుకాణాలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేసి మంగళవారం మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 30 కుటుంబాలు కుండలు విక్రయించి ఉపాధి పొందుతున్నాయని, వ్యాపారి శ్రీనివాస్ కుండలు విక్రయిస్తుండడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, ఉన్నతాధికారులు కలుగజేసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వాయిలాల నాగమ్మ, సిలివేరు వెంకటమ్మ, సిలివేరు నర్సమ్మ, దొంబాటి గంగమ్మ, ఖమ్మంపాటి పెద్ద శ్రీను, ఖమ్మంపాటి చినశ్రీను, ఖమ్మంపాటి మధు, వావిలాల ఉమ ఉన్నారు.

రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : ప్రభాకర్

సూర్యాపేటటౌన్, మే 13 : రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ సంఘం నాయకుడు, జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. శాంతినగర్ బెతెస్త మినిస్ట్రీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సువార్త చర్చి ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ పాస్టర్ సీహెచ్.శ్యామ్‌ప్రసాద్, బిషప్ డాక్టర్ ముల్లంగి జాకబ్‌రాజు, జలగం జేమ్స్, జాన్ ప్రకాశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేలా బోధించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చివ్వెంల, మే 13 : ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకునే విధంగా బోధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని ఉండ్రుగొండ శివారులో గల స్వామి నారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న నాణ్యతతో కూడిన విద్యా విధానంపై జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిబద్ధతతో పని చేసి ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకునేందకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే విద్య ప్రముఖ పాత్ర పోశిస్తుందని, అలాంటి విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందని గుర్తుచేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక బోధనపై ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. రాబోయే విద్యా ఏడాదికి ప్రణాళికలు రచించి ఆగస్టు 15 లోగా ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు వచ్చేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కో ఆర్డినేటర్లు జనార్దన్, పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆర్‌పీ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా చర్యలు : కలెక్టర్

నాగారం : కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. నాగారం మండలం వర్ధమానుకోట, నాగారం బంగ్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులను పలుకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇంబ్బందులున్నాయా? అని ఆరా తీశారు. జిల్లా యంత్రాంగం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నా ధాన్యం సేకరణలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులను సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ బ్రహ్మయ్య, డీఎం సీఎస్ ప్రసాద్, ఏఓ కృష్ణకాంత్, ఆర్ఐ అల్లావుద్దీన్ ఉన్నారు.

ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలి

సూర్యాపేటటౌన్ : పట్టణంలో అమృత్ పథకం 2.0లో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ సప్లయ్ ట్యాంకుల పైప్‌లైన్ ఎర్త్ వర్క్ పనులను రానున్న వానకాలం లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చి మాట్లాడారు. ప్రతి ఇంట్లో ప్రజలు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకొని భూమిలో నీటి శాతం పెంపొందించుకోవాలన్నారు. అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ జి.సత్యనారాయణ, మున్సిపల్ ఈఈ ఎం.కిరణ్, డీఈ సత్యారావు, రమాదేవి ఉన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు : తాసీల్దార్

మాచనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్, మే 13 : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల పరిధిలోని మాచనపల్లి, లింగంపల్లి, పెద్ద నెమిల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఆర్ఐ హసన్ ఉన్నారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ

అంతర్జాతీయ నర్స్ డే

సూర్యాపేటటౌన్, మే 13 : అంతర్జాతీయ నర్సు దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ వరమ్మ, రేణుకబాయి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత మెడికల్ వైద్య సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వీరయ్య కుటుంబానికి ఆర్థికసాయం


వీరయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్, మే 13 : మండల పరిధిలోని భక్తళాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గోపాల్‌దాస్ వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వీరయ్య కుటుంబానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం మంగళవారం ఆ నగదును కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు జుట్టుకొండ గణేశ్, నెమ్మాది కృష్ణ, శ్రీరాములు, వాడపల్లి రాంబాబు, రవి, గురుస్వామి, గందం గణేశ్ పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెట్టొద్దు : ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల, మే 13 : రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దని, దీనివల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల బావులు, బోర్ల వద్ద ఉన్న మోటార్లు, వైరు, గడ్డివాములు కాలిపోతాయని, రాత్రి వేళల్లో మంటలు వ్యాపించి ఊర్ల మీదకు వచ్చి ఇండ్లకు నిప్పంటుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పశువులకు మేత దొరక ఇబ్బంది పడుతాయని, వరి కొయ్యలకు నిప్పంటిచవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులు పొలాల వద్ద ఉన్న మోటార్లను ఇంటి వద్ద భద్రపర్చరోవాలని, చోరీ జరిగే ప్రమాదం ఉందని సూచించారు.

బంగారం ఆశచూపి రూ.3 లక్షలు కుచ్చుటోపి

మేళ్లచెర్వు, మే 13 : లంకెబిందెలు ఆశచూపి రూ.3 లక్షలకు బురిడీ కొట్టించిన ఘటన మంగళవారం మేళ్లచెర్వులో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని హిందూపురం ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు స్థానికంగా పిట్టలు పట్టి విక్రయిస్తూ కొంత కాలంగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రానికి చెందిన ఇరిగెల శంభిరెడ్డితో వారికి పరిచయం ఏర్పడింది. ఇటీవల తిరిగి ఏపీకి వెళ్లిన ఆ వ్యక్తులు అక్కడి నుంచి శంభిరెడ్డికి ఫోన్‌చేసి తమకు లంకెబిందెలు దొరికాయని, వాటిని ఎలా అమ్మాలో తెలియడం లేదని వీడియోలో చూపించారు. డబ్బుతో వస్తే బంగారం ఇస్తామని హిందూపురానికి శంభిరెడ్డిని రప్పించుకున్నారు. మొదట కొంత అసలు బంగారాన్ని చూపించి చెక్ చేసుకోమన్నారు. దీంతో బాధితుడు రూ.3 లక్షలు ఇచ్చి మరింత బంగారం తీసుకొచ్చాడు. ఇంటికి వచ్చి పరీక్షించగా అది నకిలీదని తేలింది. ఈ మేరకు శంభిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేశ్ పేర్కొన్నారు.

నేడు కోదాడలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, మే 13 : మండల పరిధిలోని దోరకుంట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగిస్తున్నందున బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ రూరల్ ఏఈ సైదా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోరకుంట సబ్ స్టేషన్ పరిధిలోని నెమలిపురి కాలనీ, తమ్మర, ఇండస్ట్రియల్ పరిధిలో కరెంట్ ఉండదని చెప్పారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి

చిలుకూరు, మే 13 : చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన గన్నా వెంకటేశ్వర్లు, గన్నా సత్యనారాయణ, గోపిదేశి ముత్తయ్య రోజు మాదిరిగానే మేత కోసం పశువులను పొలాల్లో వదిలేశారు. గ్రామ పరిధిలోని సబ్బుల ఫ్యాక్టరీ గోదామ్ వెనుక గల పొలాల్లో కరెంటు తీగలు షాక్ కొట్టి అక్కడి కక్కడే మృతి చెందినట్లు రైతులు తెలిపారు. వీటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని బాధిత రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అవినీతి, అక్రమాలపై ఎట్టకేలకు సమావేశం

ఆరోగ్యశాఖ, టీజీఎంసీ, ఐఎంఏ ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్

నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

సూర్యాపేట, మే 13 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ దవాఖానలు, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నడుస్తున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు రావడం, వాటిని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విచారణ చేసి నిర్ధారించడం, అనుమతులు ఇవ్వడం పట్ల అధికారులపై అనుమానాలు వ్యక్తం చేయడం.. ఇలా అనేక అవినీతి, అక్రమాలు రోజుకొకటి వెలుగులోకి వచ్చినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకుండా నకిలీ పత్రాలతో నడిపిస్తున్న స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడి ఫిర్యాదుతో డీఎస్పీ పార్థసారథి, ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులును ఏసీబీ అధికారులు పట్టుకోవడంతో జిల్లాలో పెద్ద సంచలనమే అయ్యింది. ఇంత జరిగిన తరువాత కలెక్టరేట్ కార్యాలయంలో ఆరోగ్యశాఖ, టీజీఎంసీ, ఐఎంఏ ప్రతినిధులతో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సమావేశం ఏర్పాటు చేశారు. అర్హత లేని వైద్యులు చికిత్సలు అందిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారితో పాటు ఐఎంఏ ప్రతినిధులు మూడు బృందాలుగా ఏర్పడి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనల ప్రకారం జిల్లాలోని ప్రతి హాస్పిటల్, డయాగ్నోస్టిక్ సెంటర్లను పరిశీలించి అక్రమాలకు పాల్పడే వారిని, తప్పులను గుర్తించి నోటీసులు ఇచ్చి విచారించాలని తెలిపారు. అర్హత లేకుండా నిర్వహిస్తున్న ఆపిల్ స్కాన్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్‌ను మూసీ వేశామని చెప్పారు. సాయిగణేష్, శ్రీకృష్ణ హాస్పిటళ్లపై పూర్తి స్థాయి విచారణ చేసి రిపోర్టును అందించాలని అధికారులను ఆదేశించారు.

అవినీతి, అక్రమాలపై చర్యలేవి?

అర్హత లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను మూసి వేశారు, మిగిలిన వాటిపై విచారణకు ఆదేశించారు సరే వాటికి కారణమైన జిల్లా వైద్యా ఆరోగ్యశాఖపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కనీస విచారణ చేయకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది సంవత్సరాలుగా ఈ శాఖలో ఒకటి రెండు రోజులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టలేదని, అలాగే చిన్నచిన్న కారణాలతో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. కానీ ఇటీవల సస్పెండైన ఉద్యోగికి వేతనం ఇచ్చేందుకు లక్ష రూపాయలు అడిగినట్లు వీడియో రూపంలో బాధితుడు ఫిర్యాదు చేశాడు. అర్హత లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు రెన్యూవల్స్ చేయడం లాంటి అనేక అవినీతి ఆరోపణలు వచ్చి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సూర్యాపేటకు వచ్చి విచారణ చేసి తప్పులు జరిగాయని, ఈ తతంగంలో జిల్లా వైద్యశాఖ అధికారుల పాత్ర ఉందని మీడియాకు చెప్పి దాదాపు నెల రోజులు గడుస్తున్నా దీనిపై విచారణ చేయకపోవడం పట్ల కింది నుంచి పైదాకా అవినీతి మయంగా మారిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. పైగా తూతూ మంత్రంగా సమావేశం ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించడం గమనార్హం.

రికార్డులు మాయం?

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కొన్ని ఫైల్స్ మాయమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏండ్ల తరబడి అటెండెన్స్, మందుల కొనుగోళ్లతో పాటు అనేక రకాల ఫైళ్లు కార్యాలయంలో స్టోర్ చేస్తారు. జిల్లాలో దాదాపు అన్ని రికార్డులు చెక్కుచెదరకుండా ఉన్నట్లు తెలుస్తుండగా కొన్ని అటెండెన్స్ రిజిస్టర్లు అది కూడా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు కాజేసినట్లు ఆరోపణలు ఉన్న రికార్డులు మాత్రమే మాయం అయినట్లు కార్యాలయ వర్గాల ద్వారా వినికిడి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేస్తే అన్ని విషయాలు బహిర్గతం అవుతాయని పలువురు కోరుతున్నారు.

డీఎంహెచ్‌ఓపై సీఎస్‌కు ఫిర్యాదు..

ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు నిబంధనల మేరకు ధ్రువపత్రాలు లేకున్నా విచారణ చేయకుండా ఉద్దేశపూర్వకంగా అనుమతులు మంజూరు చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేసి డీఎంహెచ్‌ఓతోపాటు కుట్రలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్‌లకు ఇ-మెయిల్, వాట్సాప్‌ల ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు జత పర్చిన తప్పుడు ధ్రువపత్రాలను సైతం ఫిర్యాదులో పొందుపర్చినట్లు పేర్కొన్నాడు. ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై అవినీతి ఆరోపణలు వస్తుండడం, శాఖ అధికారుల తీరుతో ప్రైవేట్ ఆసుపత్రులపై కేసులు నమోదు చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ పోలీసులు ఏసీబీకి చిక్కినా, అక్రమాలకు పాల్పడినా వైద్య ఆరోగ్యశాఖ అధికారిపై చర్యలు తీసుకోవడం లేదన్నాడు. దీంతో సీఎస్, సంబంధిత శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోని పక్షంలో ఎంతో గౌరవం ఉండే వైద్య ఆరోగ్యశాఖ పరువు మరింత బజారున పడకుండా కాపాడేందుకు ఆందోళనలకు దిగుతామని ఫిర్యాదులో పేర్కొన్నట్లు మధు తెలిపాడు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కె.నరసింహ

కేసుల దర్యాప్తులో పక్కా ఆధారాలు నమోదు చేయాలి : ఎస్పీ

సూర్యాపేటటౌన్, మే 13 ఫ్ర కేసుల దర్యాప్తులో సాక్ష్యాలు, ఆధారాలు పక్కగా నమోదు చేయాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. కేసుల్లో శిక్ష అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి కోర్టు, పోలీసుశాఖ సమన్వయంపై మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్‌లో ఉన్న కేసులను ఎక్కువ పరిష్కరించాలన్నారు. కేసుల్లో నిందితులను దోషులుగా నిరూపించి శిక్ష పడేలా దర్యాప్తును పక్కాగా, నైపుణ్యంతో చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ